# బంగారు నెమలి

ఒకరాత్రి క్షేమారాణి హంస తూలికా తల్పంపై శయనించి హాయిగా నిద్రపోయింది. అటు పిమ్మట కొంతసేపటికి ఆమె సోగ కనురెప్పలపై ఒక బంగారు నెమలి పింఛం తళతళా మెరిసినట్లయింది. 'ఆహా! ఎంత సొగసైన పైడి నెమలి' అని ఒళ్ళంతా కళ్ళు చేసుకొని ఆ మహారాణి అదేపనిగా ఆ సువర్ణ మయూరం సౌందర్యంలో తన్మయమైంది. పిమ్మట ఆ నెమలి ఆమెకేదో ధర్మబోధ చేస్తున్నట్లుకూడా వినిపించింది. ఆనందబాష్పాలు జాలువారగా ఆమె ఆ ధర్మబోధామృతం ఆస్వాదించింది.

మళ్ళీ కళ్ళు తెరిచి చూచింది. పైడి నెమలి అంతలోనే అదృశ్యమైపోయింది. మరునాడామె మహారాజుతో తన కల సంగతి చెప్పి బంగారు నెమలి కావాలని కోరింది. బంగారు నెమళ్ళెక్కడైనా ఉంటాయా? అని మహారాజనేక విధాలుగా మథనపడ్డాడు. అయితే కొందరు బోయవాళ్ళటువంటి నెమళ్ళుండేమాట వాస్తవమేననీ, అవి హిమాలయ ప్రాంతంలో దండక పర్వతం చరియలపై నివసిస్తుంటాయనీ నచ్చచెప్పారు.

వెనువెంటనే మహారాజొక బోయవాణ్ణి పిలిచి హిమాచల ప్రాంతానికి పంపించాడు. వాడతి కష్టంమీద బంగారు నెమలి ఉన్న చోటు కనిపెట్టి, దాన్ని పట్టుకోడానికి వలలు పన్ని ఆ సమీపంలోనే ఒకచోట పొంచి కూర్చున్నాడు. నెమలి తెల్లతెల్లవారేవేళ వలలు పన్నినచోటే పురివిప్పి ఆడింది. ఇక నెమలిని పట్టుకోవచ్చునని బోయవాడెంతైనా సంబరపడ్డాడు. పైడి నెమలి వలలో చిక్కుకొని కొంతసేపు విలవిలా తన్నుకుంది. అయితే వెంటనే అది ఈ విధంగా సూర్యోపస్థాన మంత్రం పునశ్చరణ చేసింది.

‘శ్లో’

పద్మినీప్రియ, లోకబాంధవా,
సకలేశ!
“రక్షింపవే, రాగశృంఖలముల
నుండి!
అసుర సంహారకారక,
సప్తాశ్వ
మమ్ము బ్రోవవే, ప్రభావాహిత
ధామమునుండి!”


నెమలి అటుపిమ్మట వెంటనే వలలోనించి తప్పించుకొని, దండక పర్వత శిఖరంపైకెక్కి హాయిగా పురివిప్పి నాట్యం చేసింది. తరవాత బోయవాడెన్నిమారులు ప్రయత్నించినా మరి బంగారు నెమలి దొరకలేదు!

పాపం క్షేమారాణి తనకా నెమలి దొరకలేదనే వేదనతోనే కుమిలి కృశించి కాలధర్మం చేసింది. ఆమె భర్త వారాణాసీ రాజ్యాధిపతి. ఎంతటి ప్రాభవాధికారాలున్నా ఒక నెమలిని చేజిక్కించుకోవడానికి కూడా అవి కొరగాలేదనే వేదనతో దిగాలుపడిపోయి అతడు కూడా మరికొంత కాలానికి కాలధర్మం చేశాడు.

మరణించేముందు దండకపర్వత శిఖరంపై ఒక శాసనం ప్రతిష్ఠింప చేశాడు. పైడి నెమలి మాంసం భక్షించిన వారజరామరులు కాగలరనీ, అది మానవులవశ్యం భుజింపదగిన మాంసమనీ ఆ శాసనంపై చెక్కించాడు.

అనంతరం వారాణాసీ రాజ్యంలో ఆరుగురు రాజన్యులు పరిపాలించారు. అయితే వారెవరు బంగారు నెమలిని పట్టుకోలేకపోయారు. ఏడవ మహారాజది తమ వంశానికొక పెద్ద కళంకమనీ, వెంటనే అది తొలగించివెయ్యాలనీ నిశ్చయించి నెమలి వేటలో నిపుణుడైన ఒక బోయవాణ్ణి హిమాలయానికి పంపించాడు.

బోయ తనతో ఒక ఆడునెమలిని కూడా తీసుకువెళ్ళాడు. సువర్ణ మయూరం తిరిగే ప్రదేశంలో



బుద్ధజన్మకు పూర్వం బోధి సత్వుడు వెస్సంతరుడనే రాజకుమారుడుగా జన్మించాడు. వెస్సంతరుడు గొప్ప దానశీలి. అతనివద్ద ఒక తెల్లఏనుగు ఉన్నది. అది ఎక్కడ ఉంటే అక్కడ కరువు కాటకాలుండవు. కళింగదేశంలో ఒకసారి దుర్భిక్షం రాగా, కళింగబ్రాహ్మణులు కొందరు వచ్చి ఆ శ్వేత గజాన్ని దానం అడుగుతారు. వెస్సంతరుడు ఆ ఏనుగును దానం చేస్తాడు. ప్రజలకు ఈ దానం ఇష్టం

## బంగారు నెమలి

వలలు పన్ని అక్కడే ఆడునెమలి నృత్యం చేసేటట్లు ఏర్పాటు చేశాడు. ఆడునెమలి కన్నుల పండువుగా నృత్యం చేసి బంగారు నెమలి హృదయం పులకరించేటట్టుగా కేకాధ్వనులు విసిరింది. పాపం పైడి నెమలి ఆ మధుర ధ్వనులు విని నెమ్మదిగా అక్కడికి వచ్చి, ఆ వలలో చిక్కుకుపోయింది. అది చూచి ఆడనెమలి ఇంకా సొగసుగా నృత్యం చేసింది. స్వర్ణమయూరం ఆ నృత్యతన్మయతలో సూర్యోపస్థాన మంత్రం పునశ్చరణ చెయ్యడమే మరచిపోయింది. కొంతసేపటికసలా మంత్రమే మరిచిపోయింది.


సమయం కనిపెట్టి బోయవాడు బంగారు నెమలిని పట్టుకొని కాశీ నగరానికి తీసుకుపోయాడు. కాశీ మహారాజు దానిని చూచి ఇన్నాళ్లకు తమ పూర్వుల కోరిక నెరవేరిందిగదా అని ఎంతో సంతోషించాడు.

"మహారాజా, మీరు నన్నెందుకిలా బంధింపజేశారు?" అని అడిగింది సువర్ణమయూరం.

"నీ మాంసం తిన్నవారికి ముసలితనము, చావు రావని తెలిసింది. కనకనే నిన్ను పట్టించాను." అన్నాడు కాశీరాజు. "నేనే చనిపోతే నా మాంసం తిన్నవారు ముసలితనము, చావు ఎలాగ తప్పించుకొంటారు?" అని అడిగింది నెమలి. "నీ శరీరం అంతా బంగారమే. కనక నీమాంసం తిన్నవారజరామరులౌతారని అంటున్నారు." అన్నాడు రాజు. దానికి నెమలి ఇలాగ బదులు చెప్పింది.

"మహారాజా ఇదంతా కేవలం మిథ్య. అది అలాగుండగా అసలు నా శరీరం బంగారం కావడానికొక కారణం ఉంది. చాలా కాలం కిందట నేనీ కాశీనగరంలో చక్రవర్తినై ఈ రాజ్యంఅంతా పాలిస్తూ ఇక్కడ పంచశీల ధర్మం ప్రతిష్ఠింపజేశాను. అయితే ఏదో ఒక చిన్న దోషం వల్ల నాకు నెమలి జన్మ వచ్చింది."

కాశీరాజిది విని "దీనికి తార్కాణం ఏదైనా ఉన్నదా!" అని ప్రశ్నించాడు. "లేకేమి? ఈ నగ



లేక వెస్సంతరుణ్ణి రాజ్యంనుండి వెళ్ళగొడతారు. అతడు అడవులలో భార్యాపుత్ర సమేతుడై తిరుగుతూ తనకు మిగిలిన రథాలను కూడా కొందరు బ్రాహ్మణులకు దానం చేస్తాడు. ఎడమవైపు చిత్రభాగంలో గజదానం, కుడివైపుభాగంలో రథదానం కనిపిస్తాయి. (గుంటూరుజిల్లా గోలివద్ద గల బౌద్ధశిల్పకళ)

రంలో మంగళపుష్కరిణి లోపల తవ్వితే నా రత్నాల రథం బయట పడగలదు." అని బదులు చెప్పింది నెమలి.

పిమ్మట ఆ పుష్కరిణి తవ్వి ఆ రత్న రథం పైకితీశారు. మహారాజధి చూచి ఎంతో ఆశ్చర్యపడి వారాణాసీ రాజ్యం అంతా ఆ నెమలికి ధారాదత్తం చెయ్యాలని అనుకొన్నాడు. కాని నెమలి దాని కంగీకరించలేదు. కాశీ రాజ్యంలో పంచశీల ధర్మ ప్రతిష్ఠచేసి తిరిగీ దండక పర్వత శిఖరానికి వెళ్ళిపోయింది.

శ్రావస్తీ నగరంలో జేతవనంలో నివసిస్తున్న సమ్యక్సం బుద్ధ గౌతమ బుద్ధుడీ గాథ అంతా ఒక భిక్షుకునికి వినిపించి ప్రశాంత స్వరంతో నెమ్మదిగా ఇలాగ ఉపదేశించాడు. 'నాయనా, భిక్షూ! చక్కగా అలంకరించుకొని జేతవనానికి వచ్చిన ఒక సుందరిని గూర్చి నీవు సాభిలాషంగా ప్రసంగించడంలో ఆశ్చర్యం ఏమి ఉంది? మహాశ్రద్ధాళువై మంత్రం పునశ్చరణ చేసే సువర్ణ మయూరమే ఆడునెమలి నృత్యం చూచి మరులుకొని, మంత్రం విస్మరించి, బోయవాని వలలో చిక్కుకొన్నది. కామినీమణులెలాంటివారినైనా మోహపాశాలలో బంధించి వెయ్యగలరు సుమా!

పూర్వ జన్మలో నేనే ఆసువర్ణ మయూరమై అవతరించాను. ఆనందుడు కాశీరాజై అవతరించాడు. నావంటివానికే అలాంటి భ్రాంతి కలిగింది. నాయనా చూశావా? సుందరీమోహ బంధాల వైచిత్రి!" ఆ ఉపదేశం విని భిక్షుకులందరూ బుద్ధదేవుని ప్రశంసిస్తూ జయజయ ధ్వానాలు చేశారు. ★

(ఆలిండియా రేడియో ప్రసారితం.)


పంచతంత్రం

బొమ్మల కథల పుస్తకం

మొదటి భాగం

(మిత్రభేదం, మిత్రలాభం)

కర్త: కీ॥ శే॥

విశ్వాత్ముల నరసింహమూర్తి

వెల: రూ. 1-8-0

ఆంధ్రగ్రంథమాల మద్రాసు